క్లుప్తంగా

గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

ఉత్సవ కమిటీ నిర్వాహకులకు అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ జయకృష్ణ, ఎస్సై అప్పారావు

పోలవరం రూరల్: వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పోలవరం డీఎస్పీ కె. జయకృష్ణ సూచించారు. పోలవరంలో నిర్వహించిన గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు ఆన్‌లైన్ ద్వారా తప్పనిసరిగా అనుమతి పొందాలని, భద్రత కోసం ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. ఊరేగింపుల్లో డీజేలు, అధిక శబ్దాలు, అశ్లీల నృత్యాలు లేదా రెచ్చగొట్టే నినాదాలకు అనుమతి లేదని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలనే ఉపయోగించాలని, నిమజ్జన వేడుకల్లో మద్యం సేవించిన వారిని దూరంగా ఉంచాలని కోరారు.

వాహనం ఢీకొని వృద్ధుడి మృతి

ఘటనా స్థలంలో వెంకటేష్ మృతదేహం

కొయ్యలగూడెం: గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో వృద్ధుడు మృతి చెందిన ఘటన దిప్పకాయలపాడు తూర్పు కాల్వ వంతెనపై మంగళవారం ఉదయం సంభవించింది. దిప్పకాయలపాడు గ్రామానికి చెందిన ఆసుబోయిన వెంకటేశ్ (75) ఉపాధి హామీ కూలీగా పనిచేస్తున్నారు. బిల్లిమిల్లి సమీపంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులకు హాజరు కావడానికి సైకిల్‌పై వెళుతుండగా.. గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెంకటేశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ముగ్గురు సంతానం ఉన్నారు. ఈ ఘటనపై ఎస్సై వి.చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈవీ 'ప్రయాణం' ఈజీ!

- పర్యావరణ పరిరక్షణకు 'ఈవీ'లే దిక్సూచి
- వేగంగా విస్తరిస్తున్న వినియోగం
- వినియోగదారులకు ఆదా.. ఆదాయానికి మించి ప్రయోజనాలు
- నేడు ప్రపంచ విద్యుత్ వాహనాల దినోత్సవం

ఎలక్ట్రిక్ వాహనాలు

ద్వారకాతిరుమల: పెరుగుతున్న కాలుష్యం, రోజురోజుకూ భారమవుతున్న ఇంధన ధరలు, వాతావరణ మార్పుల ప్రభావం.. వీటన్నింటికీ ప్రత్యామ్నాయంగా ప్రపంచవ్యాప్తంగా విద్యుత్ వాహనాల (ఈవీ) వినియోగం వేగంగా విస్తరిస్తోంది. పెట్రోల్, డీజిల్ వాహనాలకు భిన్నంగా విద్యుత్‌తో నడిచే ఈ వాహనాలు కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు, వినియోగదారులపై ఇంధన వ్యయ భారాన్ని కూడా తగ్గిస్తున్నాయి. ఈవీల మరో ప్రత్యేకత ఏమిటంటే.. విద్యుత్ మోటార్లు సాంప్రదాయ ఇంజిన్ల కంటే నిశ్శబ్దంగా పనిచేస్తాయి. దీంతో శబ్ద కాలుష్యాన్ని తగ్గించడంలోనూ ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. పర్యావరణ హితమైన రవాణా వ్యవస్థ వైపు ప్రజలను నడిపించాలనే ఉద్దేశంతో ఏటా సెప్టెంబర్ 9న ప్రపంచ విద్యుత్ వాహనాల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోనూ ఆర్టీసీ కీలక అడుగులు వేస్తోంది. ఏపీఎస్ ఆర్టీసీ రాష్ట్రవ్యాప్తంగా 1,050 ఎలక్ట్రిక్ బస్సులను 'పీఎం ఈ–బస్ సేవా' కింద ప్రవేశపెట్టే ప్రణాళికలో ఉంది. దీని పూర్తి అమలుకు మార్చి 2027 నాటిని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో 750 బస్సులను 11 నగరాలకు, మరో 300 బస్సులను తిరుమల – తిరుపతి మార్గానికి కేటాయించారు.

కాలుష్యానికి చెక్..

సాంప్రదాయ పెట్రోల్, డీజిల్ వాహనాల నుంచి వెలువడే ఉద్గారాలు గాలి కాలుష్యానికి ప్రధాన కారణాల్లో ఒకటి. అయితే, ఈవీల్లో టెయిల్‌పైప్ ఉద్గారాలు ఉండవు. ఫలితంగా నగరాలు, పట్టణాల్లో గాలి నాణ్యత మెరుగుపడేందుకు ఇవి దోహదపడతాయి. ముఖ్యంగా ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఈవీల వినియోగం పెరగడం వల్ల వాయు కాలుష్యంతో పాటు శబ్ద కాలుష్యం కూడా గణనీయంగా తగ్గుతుంది.

ప్రయాణ ఖర్చు ఆదా

ఈవీ యజమానులకు ప్రధానంగా కలిగే ప్రయోజనం రోజువారీ ప్రయాణ ఖర్చు తగ్గడం. పెట్రోల్, డీజిల్‌తో పోలిస్తే విద్యుత్‌ను వినియోగించడం వల్ల కిలోమీటరుకు అయ్యే వ్యయం చాలా తక్కువ. రోజూ కార్యాలయాలు, వ్యాపారాలు, విద్యాసంస్థలు, ఇతర అవసరాల కోసం ఎక్కువ దూరం ప్రయాణించే వారికి ఇది దీర్ఘకాలంలో భారీ మొత్తాన్ని ఆదా చేస్తుంది.

నిర్వహణ వ్యయం కూడా తక్కువే

అంతర్గత దహన ఇంజిన్ వాహనాలతో పోలిస్తే ఈవీల్లో కదిలే యాంత్రిక భాగాలు తక్కువగా ఉంటాయి. ఇంజిన్ ఆయిల్ మార్పు వంటి కొన్ని సాధారణ నిర్వహణ అవసరాలు ఉండవు. దీంతో సర్వీసింగ్, నిర్వహణ ఖర్చులు తగ్గే అవకాశం ఉంది. అయితే బ్యాటరీ ఆరోగ్యం, టైర్లు, బ్రేకులు, ఇతర సాధారణ నిర్వహణ అంశాలపై మాత్రం యజమానులు శ్రద్ధ వహించాలి.

చార్జింగ్ సౌకర్యాలు విస్తరిస్తే

ఈవీల వినియోగం పెరగడానికి అవసరమైన చార్జింగ్ మౌలిక వసతులు కూడా క్రమంగా విస్తరిస్తున్నాయి. ఇళ్ల వద్ద, కార్యాలయాల్లో, వాణిజ్య ప్రాంతాల్లో చార్జింగ్ సదుపాయాలు అందుబాటులోకి రావడం వినియోగదారులకు మరింత సౌకర్యాన్ని కల్పిస్తోంది. సౌర విద్యుత్ వంటి పునరుత్పాదక ఇంధన వనరులతో ఈవీ చార్జింగ్‌ను అనుసంధానిస్తే పర్యావరణ ప్రయోజనం మరింత పెరిగే అవకాశం ఉంది.

సవాళ్లూ ఉన్నాయి..

ఈవీలకు ప్రయోజనాలతో పాటు కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. వాహనం కొనుగోలు ధర, బ్యాటరీ ఖర్చు, చార్జింగ్ సమయం, దూర ప్రయాణాల్లో చార్జింగ్ స్టేషన్ల లభ్యత వంటి అంశాలను కొనుగోలుదారులు ముందుగానే పరిశీలించాలి. వాహనం కొనుగోలు చేసేటప్పుడు బ్యాటరీ సామర్థ్యం, వారంటీ, చార్జింగ్ సదుపాయం, సర్వీస్ నెట్‌వర్క్, వాస్తవిక డ్రైవింగ్ రేంజ్ వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో..

సుమారు ఈవీ టూ–వీలర్స్ (స్కూటీలు/బైక్‌లు) 18,500 – 20,000, కార్లు 1,200 – 1,500, ఆటోలు/మూడు చక్రాల వాహనాలు 2,500 – 3,000 వరకు ఉన్నాయి.

100 కిలో మీటర్ల ప్రయాణానికి అయ్యే ఖర్చు ఇలా..

వాహనం	సగటు మైలేజ్ (లీటరుకు) కి.మీలు	100 కి.మీ అవసరమయ్యేది	ధర రూ..	100 కి.మీ. ఖర్చు
పెట్రోల్ కారు	15	6.67 లీటర్లు	117.75/ లీటర్	785
డీజిల్ కారు	20	5 లీటర్లు	95.20/ లీటర్	476
ఈవీ కారు ఇంటి (ఏసీ)ఛార్జింగ్	08	12.5 యూనిట్లు	2/ యూనిట్	25
ఈవీ కారు మార్కెట్‌లో (డీసీ) ఛార్జింగ్	08	12.5	20/ యూనిట్	250

దేవస్థానం బస్సు ఢీకొన్న వృద్ధుడి మృతి

గతనెల 20న ఘటన.. 18 రోజులు మృత్యువుతో పోరాటం

తీవ్ర గాయాలపాలైన సత్యన్నారాయణ (ఫైల్)

ద్వారకాతిరుమల: లక్ష్మీపురం ఆలయం వద్ద గత నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వృద్ధుడు చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన బోళ్ల సత్యనారాయణ (75) గత నెల 20వ తేదీ రాత్రి ద్వారకాతిరుమల నుంచి తన బైక్‌పై స్వగ్రామానికి బయలుదేరారు. లక్ష్మీపురం ఆలయం వద్దకు వచ్చేసరికి.. గుండుగొలనుకుంటకు చెందిన దేవస్థానం ఉచిత బస్సు డ్రైవర్ అద్దంకి ఏడుకొండలు అజాగ్రత్తగా, వేగంగా బస్సును నడుపుకుంటూ వచ్చి, ఎలాంటి సైడ్ సిగ్నల్స్ ఇవ్వకుండా అకస్మాత్తుగా ఆలయంలోకి తిప్పాడు. దీంతో బస్సు బైక్‌ను ఢీకొనడంతో సత్యనారాయణ కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. కుటుంబ సభ్యులు క్షతగాత్రుడిని తొలుత ఏలూరులోని ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ 18 రోజుల పాటు మృత్యువుతో పోరాడిన సత్యనారాయణ మంగళవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. మృతుడి కుమారుడు బోళ్ల రవికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్‌ఐ అమీర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సుందరగిరిపై వైభవంగా పవిత్రారోహణ

- స్వర్ణ శేషవాహనంపై నారసింహుడికి కోవెల ఉత్సవం
- వేడుకల్లో నరసింహ గురూజీతో పాటు పాల్గొన్న సినీ దర్శకుడు త్రివిక్రమ్

పవిత్రారోహణ అనంతరం నారసింహుని దివ్య దర్శనం, నరసింహ గురూజీతో పాటు వేడుకల్లో పాల్గొన్న ప్రముఖ సినీ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్

ద్వారకాతిరుమల: చినవెంకన్న ఆలయానికి దత్తత దేవాలయమైన ఐఎస్ జగన్నాథపురంలోని సుందరగిరిపై కొలువైన శ్రీ కనకవల్లీ సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దివ్య పవిత్రోత్సవాలు అట్టహాసంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో రెండో రోజు మంగళవారం పవిత్రారోహణ వేడుక కన్నులపండువగా జరిగింది. ముందుగా అర్చకులు, పండితులు ఆలయ యాగశాలలో ఉదయం మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్ఛరణల నడుమ మండప పూజలు, నిత్య హోమాలు, బలిహరణ, మూలవరులకు, ఉత్సవ మూర్తులకు అభిషేకాలు, అలంకరణలు జరిపారు. ఆ తరువాత స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను స్వర్ణ శేష వాహనంపై ఉంచి పూజలు నిర్వహించిన అనంతరం దివ్య పవిత్రాలతో ఆలయం చుట్టూ కొవెల ప్రదక్షిణలు చేశారు. ఆ తరువాత స్వామివారి మూలవిరాట్, ఉత్సవ మూర్తులపై దివ్య పవిత్రాలను వేసి పవిత్రారోహణ వేడుకను నేత్రపర్వంగా నిర్వహించారు. సాయంత్రం మండప పూజలు, నిత్య హోమములు, మూలమంత్ర హోమములు, బలిహరణ, నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. హైదరాబాద్‌కు చెందిన కొచ్చర్లకోట సత్య వెంకట లక్ష్మీనరసింహ గురూజీతో పాటు ఈ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖ సినీ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పండితుల నుంచి వేద ఆశీర్వచనాన్ని పొందారు. ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. బుధవారం జరిగే పవిత్రావరోహణతో ఉత్సవాలు పరిసమాప్తం కానున్నాయి.

మద్ది క్షేత్రంలో విశేష పూజలు

జంగారెడ్డిగూడెం (చింతలపూడి): గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి వారి ఆలయంలో మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణలు చేసి స్వామిని దర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం 3 గంటల సమయానికి వివిధ సేవల ద్వారా ఆలయానికి రూ. 2,73,457 ఆదాయం సమకూరినట్లు ఆలయ కమిటీ తెలిపింది. అలాగే సుమారు 1,950 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం రూ.25 లక్షల వ్యయంతో నిర్మించనున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు రాజాన సత్యనారాయణ, ధర్మకర్తలు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి సన్నిధిలో...

మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన పూజలు నిర్వహిస్తున్న ఆలయ ఈఓ చందన, ధర్మకర్తలు

మద్ది ఆంజనేయస్వామివారిని ప్రముఖ సినీ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ముఖమండపంలో అర్చకులు వేదాశీర్వచనం గావించగా, ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణాధికారిణి ఆర్‌వీ చందన స్వామివారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని బహూకరించారు.

రాష్ట్రస్థాయి చదరంగం పోటీల్లో ప్రతిభ

టి.నరసాపురం: రాష్ట్రస్థాయి చదరంగం పోటీల్లో చిన్నగురవాయిగూడెం మోడల్ ప్రైమరీ స్కూల్ మూడో తరగతి విద్యార్థిని గుడికందుల చిరన్వి ద్వితీయ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి. కన్నయ్య తెలిపారు. ఈ నెల 4వ తేదీన గుంటూరు జిల్లా దుగ్గిరాలలోని డి.పాల్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'వి కింగ్స్ చెస్ అకాడమీ' నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్–2026' పోటీల్లో చిరన్వి ఈ ప్రతిభ కనబరిచింది. అండర్–7 బాలికల విభాగంలో ఆడిన 7 గేములకు గాను 4 పాయింట్లు సాధించి ఆమె రెండో స్థానంలో నిలిచింది. విజేతగా నిలిచిన విద్యార్థినికి నిర్వాహకులు ప్రశంసాపత్రం, మెమొంటోతో పాటు నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేసి విద్యార్థినిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. విజయమణి, ఎం. మోహినికుమారి, జి. శ్రీదేవి, ఎస్. రవికుమార్, విద్యార్థి తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థిని చిరన్విని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా

ROSARB ప్రాంతీయ కార్యాలయం (రాజమండ్రి)

5వ అంతస్తు, 36-7-14, కొండూరి స్క్వేర్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి-533102, ఆంధ్రప్రదేశ్, ఇండియా

ఫోన్ : 0883-2490509, ఇమెయిల్ : sarrjy@bankofbaroda.com

ఈ వేలం ద్వారా వాహనములు అమ్మకం https://www.bankeauctions.com

ఈ దిగువ తెలిపిన ఋణగ్రహీతలు బకాయి చెల్లింపు నందు విఫలమగుటచే బ్యాంక్ వారు ఋణగ్రహీత మరియు హామీదారులచే అమలుచేయబడిన తనఖా ఒప్పందము క్రింద సంక్రమించిన అధికాములను వినియోగించుకుంటూ వారి వద్ద తనఖా ఉంచిన దిగువ తెలిపిన వాహనములను తిరిగి స్వాధీనత/జప్తు చేసుకొని "ఎక్కడ ఎలా ఉందో అలాగే & ఏది ఉందో అది అలాగే" అను ప్రాతిపదికన వేలం ద్వారా విక్రయం జరుపుచున్నారు. మరియు వేలం నోటీసు నందు సవివరముగా చెప్పిన నియమములు & నిబంధనలకు లోబడి మాత్రమే అమ్మకం జరుపబడును.

వ. నెం.	ఋణగ్రహీత పేరు & చిరునామా	బకాయి మొత్తం	వాహనం తయారీ & మోడల్, ఆర్‌టిఓ రిజిస్ట్రర్డు నెం.	రిజర్వు ధర	ధరావత్తు
1)	శ్రీ ఇర్లపాటి రామారావు, తండ్రి : ఇర్లపాటి మంగన్న, డి.నెం. 133, ప్రగడపల్లి, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534315	రూ. 24,49,706.50 పై. + తేది.23-09-2025 నుండి వడ్డీ	Vehicle No : AP39UK 7189 Make: Ashoka Leyland Model: GM4220/66 H CO	రూ. 19,80,000/- (జియస్‌టి తో కలిపి)	రూ. 1,98,000/-

వేలం తేది. 28.09.2026, సమయం : మ॥ 02.00 గం॥ల నుండి సా. 6.00 గం.ల వరకు. (ప్రతి 10 ని॥లకు అపరిమిత పొడిగింపుతో). బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,000/-

ఆసక్తి గల కొనుగోలుదారులు / బిడ్డర్లు ఈ తనఖా ఉంచిన చరాస్తులను తేది.18.09.2026 న (ఈ తేదీ లోపు) ఉదయం గం.10.30 ల నుండి సాయంత్రం గం.4.00 ల వరకు తనిఖీ చేసుకొనవచ్చును.
పూర్తి వివరముల వేలం నోటీసు & టెండరు దరఖాస్తు https://baanknet.com నందు అప్‌లోడ్ చేయబడినది.
ఇతర ఏమైనా సమాచారము కొరకు బ్రాంచ్ సెల్: 7569961199 నందు సంప్రదించగలరు.
ఇ-మెయిల్ ఐడి : support.BAANKNET@psballiance.com
వాహనం రిజిస్ట్రేషన్ (FRC) బాధ్యత విజయవంతమైన బిడ్డర్‌ది మాత్రమే మరియు రిజిస్ట్రేషన్ పేరు మారిన తరువాత మాత్రమే వాహనం ఇవ్వబడును.
గమనిక : గోడౌన్ అద్దెను విజయవంతమైన బిడ్డరు చెల్లించవలెను.

తేది: 08.09.2026, ప్రదేశం : రాజమండ్రి సం/-అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

జంగారెడ్డిగూడెం బ్రాంచ్, శివ హాస్పిటల్ కాంప్లెక్స్, APSRTC బస్టాండ్ దగ్గర, జంగారెడ్డిగూడెం-534447.
ఇమెయిల్ ఐడి: iob3641@iob.in, ఫోన్: 8925953641

e-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు నందలి రూలు 8(6) / రూలు 9(1) నిబంధనల ప్రకారం)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వారికి ఋణగ్రహీత: 1. M/s దివ్య శ్రీ వినాయక షూమార్ట్, ప్రొప్రయిటర్: శ్రీ జయవరపు సత్యనారాయణ, ఆఫీస్ చిరునామా: నెం. 6-1-96/5, C/o దివ్య శ్రీ వినాయక షూమార్ట్ ఏలూరు రోడ్, ఆర్‌టిసి కాంప్లెక్స్ ఎదురుగా, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా, ఏపి 534447. (ఋణగ్రహీత). 2. శ్రీ జయవరపు సత్యనారాయణ, తండ్రి: జయవరపు అప్పారావు, చిరునామా: నెం. 2-202/ఎ, దేవులపల్లి, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా, ఏపి-534451. (ఋణగ్రహీత). 3. శ్రీమతి జె భారతి, భర్త: శ్రీ జయవరపు సత్యనారాయణ, చిరునామా: నెం. 2-202/ఎ, దేవులపల్లి, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా, ఏపి-534451. (హామీదారు). 4. లేటు శ్రీమతి వాగు నాగ సూర్య విజయలక్ష్మి, భర్త: వాగు రాధా కృష్ణ, చిరునామా: హెచ్.నెం. 140, పొంగుటూరు, కొయ్యలగూడెం మండలం, ఏలూరు జిల్లా, ఏపి-534451 (హామీదారు / తనఖాదారు (మరణించినారు)). 5. శ్రీ వాగు భాను, తండ్రి: వాగు రాధా కృష్ణ, చిరునామా: హెచ్.నెం. 140, పొంగుటూరు, కొయ్యలగూడెం మండలం, ఏలూరు జిల్లా, ఏపి - 534451. లేటు శ్రీమతి వాగు నాగ సూర్య విజయలక్ష్మి యొక్క చట్టపరమైన వారసులు. 6. శ్రీ వాగు వేణు, తండ్రి: వాగు రాధా కృష్ణ, చిరునామా: హెచ్.నెం. 140, పొంగుటూరు, కొయ్యలగూడెం మండలం, ఏలూరు జిల్లా, ఏపి-534451. లేటు శ్రీమతి వాగు నాగ సూర్య విజయలక్ష్మి యొక్క చట్టపరమైన వారసులు. వారు తేది.07.09.2026 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.6,40,480/- (అక్షరాల ఆరు లక్షల నలభై వేల నాలుగు వందల ఎనభై రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు ఖర్చులు కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారిచే లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి వేసిన దిగువ వివరించిన సెక్యూర్డ్ స్థిరాస్తులను తేది 24.09.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత మరియు హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది : 24.09.2026, ఉ॥ 10:30 గం॥ల నుండి మ॥ 12:30 గం॥ల వరకు
(వేలం పూర్తి అయ్యేవరకు ప్రతి 10 ని॥లకు ఒకసారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును)
ఇ-వేలం ప్లాట్‌ఫాం: https://baanknet.com/eauction-psb/bidder-registration
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును https://baanknet.com పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 23.09.2026 సాయంత్రం 5.00 గం॥ లోపుగా చెల్లించవలెను.

స్థిరాస్తి వివరములు

ఏలూరు (జిల్లా) (గతంలో పశ్చిమ గోదావరి జిల్లా), జంగారెడ్డిగూడెం యస్‌ఆర్‌ఓ, జంగారెడ్డిగూడెం మండలం, జంగారెడ్డిగూడెం మున్సిపల్ పరిధి, జంగారెడ్డిగూడెం, రామచంద్రపురం సమీప డి.నెం. 8-1- 15/1 కలిగిన, ఆర్‌యస్ నెం. 482/2ఎ నందు లేటు శ్రీమతి వాగు నాగ సూర్య విజయలక్ష్మి పేరున గల 190 చ॥గ॥ల రెసిడెన్షియల్ స్థలం. హద్దులు: ఉత్తరం: గోన నాగేంద్రరావు యొక్క స్థలం – 57 అ॥, దక్షిణం: బొప్పన జ్యోతి యొక్క స్థలం – 56 అ॥, తూర్పు: పంచాయతీ రోడ్డు – 30.09 అ॥, పడమర: బి. ఆదినారాయణ మరియు అప్పారావు యొక్క స్థలం – 29.6 అ॥.

రిజర్వు ధర: రూ. 15,20,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 1,52,000/-

బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/- ఏమైనా తెలిసిన ఎన్‌కంబరెన్స్‌లు: లేవు
ఆస్తి తనిఖీ తేది & సమయం: తేది 09.09.2026 నుండి ఉ॥ 10 గం॥ల నుండి సా॥ 5 గం॥ల లోపు
*స్థానిక ప్రభుత్వ బకాయిలు (ఆస్తి పన్ను, నీటి పన్ను, కరెంటు బిల్లులు మొ॥) : బ్యాంకు వారికి తెలియదు.
*చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లో ఏర్పాటుచేసిన https://baanknet.com, https://www.iob.in/ e-Auctions.aspx, https://www.publishtenders.gov.in, https://www.Iob.in లింక్‌ను రిఫర్ చేయండి. మరిన్ని వివరములకు సంప్రదించండి: ఫోన్: 89259 53641.

తేది: 07.09.2026, ప్రదేశం: జంగారెడ్డిగూడెం సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

మత్తు ఇంజెక్షన్ల కేసులో మరో ఐదుగురి అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు, చిత్రంలో సీఐ, ఎస్సైలు

జంగారెడ్డిగూడెం (చింతలపూడి): మత్తుగా ఉపయోగించే ట్రామడాల్ ఇంజెక్షన్లను అక్రమంగా కొనుగోలు చేసి, వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయిస్తున్న కేసులో మరో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు జంగారెడ్డిగూడెం డీఎస్పీ బి.వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు. ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్ సూచనల మేరకు జంగారెడ్డిగూడెం సీఐ ఎంవీ సుభాష్, ఎస్సై ఎన్. వీరప్రసాద్, సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు మెడికల్ ఏజెన్సీలపై దాడులు నిర్వహించినట్లు చెప్పారు. గతంలో లక్ష్మీ శ్రీనివాస మెడికల్ ఏజెన్సీ యజమాని కాండ్రేగుల లక్ష్మణ సాయికిషోర్‌ను అరెస్ట్ చేయగా, అతనిచ్చిన సమాచారం ఆధారంగా విస్తృత దర్యాప్తు చేపట్టి ఈ అరెస్టులు చేసినట్లు పేర్కొన్నారు.

అరెస్టయిన నిందితులు

జ్యోతిక పెద్దింటి మెడికల్ హాల్ యజమాని ఏలూరి సతీష్, రూపా పెద్దింటి మెడికల్ ఏజెన్సీ యజమాని ఏలూరి దుర్గాప్రసాద్, అదే ఏజెన్సీలో పనిచేసే దేవ రాజశేఖర్, శ్రీ భవానీ మెడికల్ ఏజెన్సీకి చెందిన మాదవరపు శివకృష్ణ, మధ్యాహ్నపువారిగూడెంలోని చిరు మెడికల్ యజమాని తమ్మిశెట్టి చిరంజీవి

880 మత్తు ఇంజెక్షన్లు స్వాధీనం

నిందితుల నుంచి 780 ట్రామడెక్స్, 100 ట్రామెక్ ఇంజెక్షన్లతో పాటు విక్రయాలకు ఉపయోగించిన మొబైల్ ఫోన్లు, సంబంధిత రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపరుస్తున్నట్లు వెల్లడించారు. యువతను పక్కదారి పట్టిస్తున్న మత్తు పదార్థాలు, ఇంజెక్షన్ల అక్రమ రవాణాపై వేగంగా స్పందించి, కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన సీఐ ఎంవీ సుభాష్, ఎస్సై ఎన్. వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై ఎం. కుటుంబరావు, క్రైమ్ ఏఎస్సై సంపత్, ఎన్.రాజేంద్ర, హెచ్‌సీ ఉమామహేశ్వరరావు, కానిస్టేబుళ్లు రమేష్, షాన్ బాబు, మణికంఠ, సత్యనారాయణ, రవికుమార్‌లను డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

జూదరుల అరెస్ట్

ఆగిరిపల్లి: మండలంలోని శోభనాపురం గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై ఎస్సై హనుమంత్ నాగరాజు తన సిబ్బందితో కలిసి దాడి చేసి 8మంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి రూ.11,600 నగదు, 7 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

యువతిని వేధిస్తున్న వ్యక్తిపై కేసు

ఉండి: యువతికి ఇష్టం లేకపోయినా ఆమెను కలిసేందుకు పదేపదే ప్రయత్నిస్తున్నాడంటూ ఓ వ్యక్తిపై యువతి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎన్నార్పీ అగ్రహారం గ్రామానికి చెందిన ఎంవీ కుమార్ అనే వ్యక్తి.. వాండ్రం శివారు వాండ్రంలంకకు చెందిన గుర్రం కుమారి కుమార్తె వెనుక పడుతూ వేధింపులకు గురిచేస్తున్నాడు. యువతికి ఇష్టం లేకపోయినా ఆ వ్యక్తి ఆమెను వేధిస్తున్నట్లు యువతి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై మల్లికార్జునరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బాలికలతో ఉపాధ్యాయుడి అనుచిత ప్రవర్తన

ఎంఈఓ విచారణ

కుక్కునూరు: పాఠశాల బాలికలతో అనుచితంగా ప్రవర్తిస్తున్నాడన్న ఆరోపణలపై ఓ ఉపాధ్యాయుడిపై ఎంఈఓ ధనలక్ష్మి మంగళవారం విచారణ చేపట్టారు. మండలంలోని బంజరగూడెం ప్రభుత్వ పాఠశాలలో ఎస్జీటీగా విధులు నిర్వహిస్తున్న ఓ ఉపాధ్యాయుడు తమ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని విద్యార్థినులు తల్లిదండ్రులకు తెలిపారు. దీంతో ఆగ్రహించిన తల్లిదండ్రులు.. ఎస్ఎంసీ సభ్యులతో కలిసి ఎంఈఓకు ఫిర్యాదు చేశారు.

పాఠశాల వద్ద ఉద్రిక్తత..

ఫిర్యాదుపై తక్షణమే స్పందించిన ఎంఈఓ ధనలక్ష్మి బంజరగూడెం పాఠశాలను సందర్శించి విద్యార్థినుల నుంచి వివరాలు సేకరించి వాంగ్మూలాలు నమోదు చేసుకున్నారు. విచారణ సమయంలో ఉపాధ్యాయుడిపై తీవ్ర ఆరోపణలు రావడంతో పాఠశాల వద్ద కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. విద్యార్థుల భద్రత విషయంలో రాజీపడేది లేదని, సమగ్ర విచారణ నివేదికను ఉన్నతాధికారులకు పంపి శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ హామీ ఇవ్వడంతో తల్లిదండ్రులు శాంతించారు. గతంలో ఇబ్రహీంపేట, నెమలిపేట పాఠశాలల్లో పనిచేసిన సమయంలోనూ సదరు ఉపాధ్యాయుడిపై ఇలాంటి ఆరోపణలే రావడంతో బంజరగూడెంకు బదిలీ చేసినట్లు సమాచారం. ఈ విషయమై ఎంఈఓ ధనలక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థుల నుంచి వివరాలు సేకరించామని, నివేదికను ఉన్నతాధికారులకు పంపి నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పచ్చపైత్యం



వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన గ్రామ సచివాలయాలను కూటమి ప్రభుత్వం తామే నిర్మించినట్లుగా పేరుమార్చి, పసుపు రంగు వేసి తమ పైత్యం ప్రదర్శిస్తోందని విమర్శలు వస్తున్నాయి. లింగపాలెం మండలం ధర్మాజీగూడెం సచివాలయానికి పసుపు రంగు వేసి, పేరు మార్చిన దృశ్యమిది.

– సాక్షి ఫొటోగ్రాఫర్/ఏలూరు

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

SALE / LEASE

School Building for Long Lease 15 Class Rooms Newly Renovated, main Centre very Near to Busstand, Railway Stn @Narsapuram Call:9985187777. [HA-805612]

Wanted

ఒమెగా హోంకేర్‌లో వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు ఇంటి/వంటపని చేయుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం. జీ: 20K. Ph: 8977639663/ 8977639662. [HA-796295]

క్రికెట్ గురించి తాజా సమాచారానికి, రచనలకు www.sakshi.com సాక్షి స్పోర్ట్స్

Services

GOLD FINANCE

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్). ✆ 81422 92071 [B-291]

CHANGE OF NAME

I, CHIMCHERLAPUDI JYOTHI SREE, W/o PRASAD BABU CHINCHERLAPUDI, R/o 4-207/20, Yelavani Garuvu, Palakollu, W.G. DT., have changed my name to CHINCHERLAPUDI JYOTHI SREE. [HA-07985]

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.